మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 129
పేజీలు : 3

శనివారం
29.11.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



## తెలంగాణ ఈగల్ ఢిల్లీలో భారీ ఆపరేషన్

**టి మీడియా, నవంబర్ 28,న్యూఢిల్లీ:**
తెలంగాణ ఈగల్ టీమ్దేశరాజధాని ఢిల్లీలో భారీ ఆపరేషన్ చేపట్టింది. ఈగల్ పోలీసులు 16 బృందాలతో అంతరాష్ట్ర ఆపరేషన్ చేపట్టాయి. దేశవ్యాప్తంగా ఉన్న భారీ నైజీరియన్ డ్రగ్ నెట్ వర్క్ ను ఈగల్ చేధించింది. 50 మంది నిందితులను తెలంగాణ ఈగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈగల్ బృందం నిందితుల నుంచి భారీగా డ్రగ్స్, డబ్బు స్వాధీనం చేసుకుంది. ఢిల్లీ-హైదరాబాద్ డ్రగ్స్ లింకులపై ఈగల్ బృందం ప్రత్యేక నిఘా పెట్టింది. దేశవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో తెలంగాణ ఈగల్ బృందం దాడులు నిర్వహించింది. వీసా గడువు ముగిసిన నైజీరియన్లను ఈగల్ అరెస్ట్ చేసింది. నోయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలో తెలంగాణ ఈగల్ బృందం దాడులు చేసింది.

# పెద్దసారే గుత్తేదారు





- యంత్రాలతో అధికారుల వ్యాపారం
- సింగరేణి లో బినామీ కాంట్రాక్టులు

**టీ మీడియా, నవంబర్ 28 , ప్రత్యేక ప్రతినిధి :** సింగరేణిలో కొంతమంది ఉన్నతాధికారుల ఇష్టారాజ్యం సాగుతోంది.. యధేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. సొంత లాభం కోసం సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో నిర్వహణకు మంగళం పాడుతున్నారు. ఆ స్థానంలో కాంట్రాక్టీకరణకు అవకా శం కల్పిస్తున్నారు. ఆ కాంట్రాక్టీకరణ పనులు కూడా అధికారులే బినామీగ చేపడుతున్నారు. స్వయా న కొందరు పెద్ద స్థాయి అధికారులే ఈ పను లు చేపట్టడం వివాదాస్పదంగా కనిపిస్తోంది. కాంట్రాక్టు పనులు బినామీల మాటున చేస్తున్నారని సమాచారం. ఉపరితల గనులలో భారీ పరిమాణంలో బొగ్గును తవ్వడానికి , రవాణా చేయడానికి పెద్ద యంత్రాలు అవసరం. యంత్రంతో కార్మికుల పనిభారం తగ్గడంతో పాటు ఉత్పత్తి పెరిగిందని యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తోంది. యాజమాన్యం భాగస్వామ్యంలో ఉంటూ నే సింగరేణిలో ఓ అధికారి ఇలా గుత్తేదారు అవతారామెత్తారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిలో వచ్చిన యాంత్రీకరణను తమ సొంత లాభం కోసం ఇలా అందిపుచ్చుకొంటున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. యాజ మాన్య, అధికార బలంతోనే కాంట్రాక్టు పనులను కైవసం చేసుకున్నారన్న విమర్శలు లేకపోలేదు.

### బినామీ కాంట్రాక్టు ఇలా...

సింగరేణి భూగర్భ గనుల్లో కోల్ ఫిల్లింగ్ విధానానికి స్వస్తి పలికారు. దాని స్థానంలో ఎస్ డీ ఎల్ యంత్రాలను తీసుకొచ్చారు. ప్రారంభంలో ఈ పనులు సింగరేణి నిర్వహణలోనే జరుగుతుండేవి, భూగర్భ గనుల్లో ఎస్ డీ ఎల్ యంత్రాలతోనే బొగ్గు ఉత్పత్తి చేపట్టారు. అందులో భాగంగానే శాంతిఖనిలో కూడా అ వ ం ల ం చేశారు. అందుకు కోసం కోల్ ఫిట్టర్ లను ఆపరేటర్లుగా మార్చేందుకు నైపుణ్య శిక్షణ ఇచ్చారు. సింగరేణిలో ఇంజనీరింగ్ వ్యవస్థను మరింత ఆధునీకరించి బలోపేతం చేశారు. ఇలా సింగరేణిలో ఏకైక ఉత్పత్తి సాధనాల్లో ఎస్ డీ ఎల్ యంత్రాలే కీలకంగా మారిపోయాయి. అందుకు సాంకేతికంగా పెద్దపీట వేశారు. ప్రత్యామ్నాయ బొగ్గు ఉత్పత్తి సాధనాలుగా ఎస్ డీ ఎల్ యంత్రాలనే ముందుకు తెచ్చారు. ఇంత ప్రాదాన్యత ఇచ్చిన యాజమాన్యం కొంత కాలానికే ఎస్ డీ ఎల్ యంత్రాల బొగ్గు ఉత్పత్తి ( ఎ ( ర ి య ు న ు ప్రైవేటీకరించారు. దీనిని కొందరు సింగరేణి అధికారులు, రిటైర్డు అధికారులు సొంతం చేసుకున్నారు. బాధ్య సింగరేణిలో కొత్తగా రంగప్రవేశం చేసిన ఎస్ డీ ఎల్ పనుల ప్రైవేటీకరణలో భాగస్వామ్యం పొందారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆధునిక ప్రధాన పనిముట్లు ఇప్పుడూ ఎస్ డీ ఎల్ యంత్రాలే కావడం గమనార్హం.

### లీగల్ గా దొరక్కుండా

సాంకేతీక జాగ్రత్తలు తీసుకొని ఇద్దరిని బినామీగా పెట్టీ సదరు అధికారి ఎస్ డీ ఎల్ గుత్తేదారు పనులు చేయిస్తున్నారు. గుత్తేదారుగా బయటకు కనిపించకుండా ఆ అధికారి తెలివిగా వ్యవహరిస్తున్నారు. పిల్లి కళ్లు మూసుకుని ఎంతకాలం పాలుతాగదనే సామెత ఆ అధికారి వ్యవహారాన్ని గుర్తు చేస్తుంది. సింగరేణిలో ఇంత పెద్దఎత్తునా జరుగుతున్న నిబంధనల ఉల్లంఘన, బాధ్యత రాహిత్యంపై యాజమాన్యం మౌనం సింగరేణిలో చర్చజరుగుచున్నది. ఈ విషయంపై తమతోటి అధికారి అనే పక్షపాతమా..? లేక అందులో వారికి కూడా ఏమైనా వాటాలు ఉన్నాయా..? లేదా ఈ తరహా పనులే.. మిగిలిన అధికారులు కూడా చేస్తున్నారా..? అందుకే ఈ మౌనమా..? ఇలా అనేక సవాలక్ష ప్రశ్నలు సింగరేణి యజమాన్యం తీరుపై తలెత్తుతున్నాయి.

### అధికారులకు ఓ రూల్.. కార్మికులకు మరో రూల్..?

సింగరేణిలో చిన్న చిన్న రప్పిదాలకే కార్మికులపై చర్యలు తీసుకోవడం సాధారణమే... అదే అధికారులు ఎంత పెద్ద తప్పులు చేసినా మాఫీ అన్నట్లే.., వారి పై చర్యలు ఉండవు,,. అధికారులు ఏం చేసినా అది చట్టబద్ధమైపోతుంది... వారేమి చేసినా ఎదురు లేదు... ఆడిందే ఆటగా పాడిందే పాటగా అధికారికంగా చలామణి అవుతుంది. సింగరేణిలో ఈ ద్వంద్వ నీతి 'మూడు పూలు - ఆరు కాయలు గా' కొనసాగుతుంది. ఎస్ డీ ఎల్ యంత్రాల కాంట్రాక్టు పనులను సాక్షాత్తు సర్వీసులో ఉన్న ఓ ఉన్నత అధికారే గుత్తేదారు కావడం సింగరేణిలో చర్చనీయాంశంగా మారింది. ఎస్ డీ ఎల్ గుత్తేదారు ప్రధాన అధికారి అనే ప్రచారం సింగరేణిలో కోడైకూస్తోంది... ఇదంతా యాజమాన్యం కనుసన్నల్లోనే జరిగిందనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో యాజమాన్యం తీరుపై సింగరేణిలో విమర్శలు పెల్లుబితున్నాయి. సదరు అధికారి గుత్తేదారు నిర్వహణలో సింగరేణిలోని 11 ఏరియాల్లోనూ, కొన్ని భూగర్భ గనుల్లో ఇప్పటికే పనులు సాగుతోన్నాయి. భూపాలపల్లిలోని కేటికే 5, కేటీకే 8 గనులతో పాటు ఇతర ప్రాంతాల్లో పనులు జరుగుతున్నాయి. సింగరేణి మార్గ నిర్దేశక బృందంలో ప్రధాన బాధ్యతల్లో ఉన్న ఉన్నతాధికారులు ఇలా గుత్తేదారు పనులు చేపట్టడంపై కార్పోరేట్ యాజమాన్యం ఎలా అవకాశం ఇస్తుందనే వాదనలు వినిపిస్తున్నాయి. సర్వీసులో ఉండీ, గుత్తేదారు చేయడానికి నిబంధనలు ఎలా ఒప్పుకుంటా యనే ప్రశ్నలు షికార్లు చేస్తున్నాయి.





# జనవరి 1న లొంగిపోతాం

## ఎంసీసీ జోన్ ప్రతినిధి అనంత్

**టి మీడియా, నవంబర్ 28,న్యూఢిల్లీ :**

ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టు దళాలు కుదేలువుతున్న విషయం తెలిసిందే. పలు రోజుల నుంచి టాప్ కమాండర్లు మల్లోజుల, ఆశన్న లొంగుబాటు, భద్రతా బలగాల ఎన్‌కౌంటర్‌లో హిడ్మా తుదిశ్వాస విడిచారు. పలువురు తమ అనుచరుల దళంతో పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. ఈక్రమంలో మరోసారి మావోయిస్టు సభ్యుల కీలక ప్రకటన వెలువడింది. వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీన లొంగిపోతామని కీలక ప్రకటన విడుదల చేశారు. ఆయుధాలతో సహా సరెండర్ అవుతామని ఎంసీసీ జోన్ ప్రతినిధి అనంత్ పేరిట లేఖ విడుదలైంది. కేంద్ర కమిటీ విజ్ఞప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు.మరోవైపు వచ్చే ఏడాది మార్చి 26లోపు మావోయిస్టు ముక్తా భారత్ చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఈక్రమంలోనే ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిసా, తెలుగు రాష్ట్రాలతో పాటు అడవులు, సరిహద్దుల్లో భారీగా బలగాలను మోహరించింది. మావోయిస్టుల జాడ కోసం అడవులను జల్లెడ పడుతున్నారు. ఆపరేషన్ కగార్‌తో టాప్ కమాండర్లను భద్రతా బలగాలు ఎన్ కౌంటర్ చేస్తున్నాయి.

## కాలుష్యంపై మోదీ
# మౌనం ఎందుకు?

### పార్లమెంట్‌లో చర్చకు రాహుల్ డిమాండ్



**టి మీడియా, నవంబర్ 28,న్యూఢిల్లీ:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఢిల్లీ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో నెలకొన్న గాలి కాలుష్యంపై చర్చించాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. గాలి కాలుష్యంపై కేంద్రానికి ఎలాంటి అప్రమత్తత, ప్రణాళిక, జవాబుదారీతనం లేదని ఆరోపించారు. ఇలాంటి హెల్త్? ఎమర్జెన్సీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. డిసెంబర్ 1న పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కొంత మంది తల్లులతో మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.గాలి కాలుష్యం కారణంగా దేశంలో ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలు రోజూ 500 మంది మరణిస్తున్నారని రాహుల్ గాంధీతో సమావేశం సందర్భంగా ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఇంకా దీనిని హెల్త్ ఎమెర్జెన్సీగా భావించడం లేదని ఆందోళన వ్యక్తం చేసారు. ఇంత జరుగుతున్నా ఇప్పటికీ కనీసం హెల్త్ అడ్వైజరీ కూడా కేంద్రం జారీ చేయలేదని మరో మహిళ ఆరోపించారు. ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని ఆమె ప్రశ్నించారు. ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే వచ్చే 10 ఏళ్లలో ఇదో పెద్ద బాంబులా మారుతుందని అన్నారు.మరోవైపు పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు నవంబర్ 30న సాయంత్రం 5 గంటలకు కాంగ్రెస్ కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయనుంది. 10 జన్‌పథ్‌లో ఉన్న సోనియా గాంధీ నివాసంలో ఈ సమావేశం జరగనుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు శీతాకాల సమావేశాల వరకు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు శనివారం వెల్లడించారు.

# కాళేశ్వరంతో చుక్క నీరు రాలే

- బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వైఖరి ఒకటే
- జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




**టీ మీడియా,నవంబర్ 28, కామారెడ్డి:**
కాళేశ్వరం ప్రాజెక్ట్ తో కామారెడ్డికి ఒక ఎకరానికి కూడా నీళ్ల రాలేదని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. జనం బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కామారెడ్డి నియోజకవర్గంలో పర్యటించారు. కామారెడ్డిలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్యాకేజీ 21, 22 ద్వారా నిజామాబాద్ కామారెడ్డి జిల్లాలకు కాళేశ్వరం నీరు తెస్తామని గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాలు నిధులు కేటీ కేటాయించినవి కేవలం కాంట్రాక్టర్లకే డబ్బులు సరిపోయాయని రైతులకు మాత్రం చుక్క నీరు రాలేదన్నారు.కాళేశ్వరం పనులను కొనసాగిస్తారా లేక ప్రత్యామ్నాయంగా కామారెడ్డి, జిల్లా రైతులకు సాగునీరు తీస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల మేలుకు చేయడం కోసమే తెలంగాణ జాగృతి జనం బాట పట్టింది అన్నారు ఇప్పటికి 11 జిల్లాల్లో పర్యటించడం జరిగింది అన్నారు. బ్రిడ్జి కూలిపోయి రెండు నెలల పాటు రాకపోకలకు అంతరాయం కలిగిన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే సైతం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.

### కవిత అరెస్ట్, స్వల్ప గాయాలు

42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కవిత శుక్రవారం కామారెడ్డిలో జాగృతి కార్యకర్తలతో కలిసి రైలు రోకో నిర్వహించారు. పోలీసులు ఆందోళనలను అడ్డుకున్నారు. దీంతో కవిత సస్యమేరా అనడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కవితతో పాటు తెలంగాణ జాగృతి కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులతో వాగ్వాదంలో కవితకు చేతికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు సంపత్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు, స్రవంతి, బాజ లలిత,యూత్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ దశలో స్టే విధించలేం


### -పంచాయతీ ఎన్నికలపై హైకోర్టు



**టి మీడియా, నవంబర్ 28 , హైదరాబాద్ బ్యూరో :** పంచాయతీ ఎన్నికలపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ దశలో ఎన్నికలపై స్టే విధించలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీవో 46పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ గురువారం వెనుకబడిన కుల సంఘాలు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్? దాఖలు చేశాయి. ఈ పిటిషన్?పై వాదనలను న్యాయవాది సుదర్శన్? వినిపించారు. చట్ట విరుద్ధంగా రిజర్వేషన్లు కేటాయించారని పిటిషనర్? తరఫు న్యాయవాది వాదించారు. డెడికేటెడ్? కమిషన్? నివేదిక ప్రకారం రిజర్వేషన్లు కేటాయించడానికి జీవో తీసుకువచ్చారని పిటిషన్? పేర్కొన్నారు. బీసీలలో అత్యంత వెనుకబడిన కులాలకు రిజర్వేషన్? కేటాయించలేదని పిటిషనర్? పేర్కొన్నారు. పంచాయతీరాజ్? చట్టం సవరణ చేశాక ఒక ఎన్నిక జరిగింది కాదని సీజే తెలిపారు. నోటిఫికేషన్? విడుదలయ్యాక ఇప్పుడు ఎందుకు సవాల్? చేస్తున్నారని సీజే ధర్మాసనం అడిగింది. తదుపరి విచారణను ఎనిమిది వారాలకు హైకోర్టు వాయిదా వేసింది. ఇందుకు సంబంధించిన అంశాలపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అలాగే డెడికేటెడ్? కమిషన్? నివేదిక ఇచ్చేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్? కోరారు. ఈ అంశాన్ని తదుపరి విచారణలో పరిశీలిద్దామని సీజే చెప్పారు.

# భారతదేశం గర్వపడేలా రాజధాని

- సీఎం చంద్రబాబు



**టీ మీడియా, నవంబర్ 28, అమరావతి :** అమరావతిని నెక్ట్స్? లెవల్?కి తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారతదేశం గర్వపడేలా రాజధాని రూపుదిద్దుకుంటుందని స్పష్టం చేశారు. అమరావతిలో 15 బ్యాంకులకు, ప్రభుత్వరంగ సంస్థల ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఏ అత్యాధునిక సాంకేతికత వచ్చినా దానిని అందిపుచ్చుకునే హబ్?గా అమరావతి తయారవుతుందని వెల్లడించారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.7 జాతీయ రహదారులు అమరావతికి అనుసంధానం అవుతాయని సీఎం వెల్లడించారు. 2028కి అమరావతిలో నిర్మాణాలన్నీ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించామని వెల్లడించారు. పదవీ విరమణ తర్వాత ఎవరైనా స్థిరపడాలనుకుంటే వారికి సరైన గమ్యస్థానంగా అమరావతి ఉంటుందని అన్నారు. వచ్చే 5 ఏళ్లు కేంద్రం రాష్ట్రానికి సహకరిస్తే నిలదొక్కుకోవటంతో పాటు దేశ ఆర్థిక ప్రగతికి వెన్నుముకగా నిలుస్తామని సీఎం స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే మిగులు జలాలు వాడుకుని దేశానికి ఆర్థిక తోడ్పాటు ఇచ్చే పోలవరం అనుసంధాన ప్రాజెక్టుకు సహకరించాలని నిర్మలాసీతారామన్?ను సీఎం కోరారు. రాయలసీమను హార్టికల్చర్? హబ్?గా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని అడిగారు.

### రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు

పూర్వోదయ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉన్నందున తగిన తోడ్పాటు ఇవ్వాలని సీఎం కోరారు. రాజధాని రైతులకు క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు మరో 2 ఏళ్లు పొడిగించాలని విజ్ఞప్తి చేసారు. అమరావతి అన్?స్థాపబుల్?గా దూసుకెళ్లేందుకు కేంద్రం అన్ని విధాలా సహకరించాలని అన్నారు. రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారని అన్నారు. 34,000 ఎకరాలు ఇచ్చిన రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచంలోనే స్ఫూర్తిదాయక ల్యాండ్‌పూలింగ్ జరిగిన ఏకైక ప్రాంతం అమరావతి అని సీఎం చంద్రబాబు కొనియాడారు.ప్రధాని మోదీ రాజధాని పనులను పునఃప్రారంభం చేశారని సీఎం తెలిపారు. 2028 మార్చి నాటికి పూర్తయ్యేలా అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. అందుకు ముఖ్య కారణం నిర్మలా సీతారామన్ అని, వీరు రాజధాని నిర్మాణానికి మాకంటే వేగంగా రూ.15,000 కోట్ల నిధులిచ్చారని కొనియాడారు. రూ.1,334 కోట్లతో వివిధ బ్యాంకులు, బీమా సంస్థల భవనాలకు శంకుస్థాపనలు జరిగాయని, ఒకేచోట అన్ని కార్యాలయాలు ఏర్పాటు చేయడం ముఖ్యమైన అంశమని తెలిపారు. దీనివల్ల 6,576 మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. నిర్మలాసీతారామన్ చాలా త్వరగా నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు గేమ్‌ఛేంజర్‌గా మారాయని సూపర్ జీఎస్టీ సంస్కరణలతో ఆర్థిక వృద్ధి జరిగేందుకు సీతారామన్ ఎంతో కృషి చేశారని సీఎం కొనియాడారు.

### భారతదేశం గర్వపడేలా

అమరావతి పనులు ఊపందుకున్న సమయంలో ప్రభుత్వం పడిపోయిందని సీఎం చంద్రబాబు తెలిపారు. వైఎస్సార్సీపీ 5 ఏళ్ల పాలనలో రాష్ట్రంలో విధ్వంసం జరిగిందని వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బయటకు తీసుకొచ్చిన ఘనత కేంద్రానిదేనని అన్నారు. రాష్ట్ర ఆర్థికస్థితి ఇంకా ఎంతో కోలుకోవాల్సి ఉందని అందుకు అనుగుణంగా వివిధ రంగాల్లో పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని వివరించారు. అమరావతిని నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని భారతదేశం గర్వపడేలా అమరావతి రూపుదిద్దుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకునే హబ్‌గా అమరావతి తయారవుతుంది.

# ఔటర్ రింగ్ రోడ్డు

## యాక్సిడెంట్లకు కేరాఫ్



**టి మీడియా, నవంబర్ 28 , హైదరాబాద్ :**

ఔటర్ రింగ్?రోడ్డు శామీర్?పేటలో కారులో మంటలు, ఈ నెల 24న డ్రైవర్? అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. 22న రెండు లారీలు ఢీకొని ఓ వ్యక్తి మరణించారు. హైదరాబాద్? నగరంలో ఔటర్ రింగ్?రోడ్డు రోజురోజుకీ ప్రమాదాలకు నిలయంగా మారుతోంది. ఇక్కడ జరిగే ఆక్సిండెట్లలో ఎక్కువగా ఎదుటి నుంచి వచ్చే వాహనదారుడు చేసిన తప్పులకు ముందు నుంచి లేదా వెనక నుంచి వస్తున్న వారు బలవుతున్నారు.

**ఎలాంటి నిబంధనలు పాటించకుండా**

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించిన రోడ్డు పై ఎలాంటి నిబంధలను పాటించకపోవటం వల్లే ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని రహదారి ట్రామా నిర్వహణ సిబ్బంది వాదన. వీరి వేగాన్ని నియంత్రించటానికి స్పీడ్?గన్లు వాడుతున్నామని పోలీసు ప్యాట్రోలింగ్ సిబ్బంది చెబుతున్నారు. లేన్ల విధానాలు పాటించకపోవటం, ఎలాంటి సిగ్నల్ లేకుండా ఒక్కసారి ఒక వైపు నుంచి మరో వైపుకి వెళ్లటం వల్ల వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయి.

**ఔటర్ రింగ్‌రోడ్డు వద్ద ప్రమాదాలకు గల కారణాలు**

రోడ్డుకి రెండు వైపులా మొదటి 4 లేన్లలో గరిష్ఠ వేగం 120 కిలోమీటర్లు కాగా, మిగిలిన 4 మార్గాల్లో గరిష్ఠంగా 80 కిలోమీటర్లు. వేగంగా వెళ్లే వాహనాలు తొలి నాలుగు లేన్లలో, మిగిలిన వాహనాలు మార్గాలలో రాకపోకలు సాగించాలి. వాహనాలు తక్కువ వేగంతో వెళ్లే లేన్ల నుంచి ఒకేసారి అధిక వేగం ఉన్న లేన్లలోకి మారటం వల్ల వెనుక నుంచి వచ్చేవి అంతే వేగంతో ఢీకొంటున్నాయి. గరిష్ఠ వేగం 120 కిలోమీటర్లు ఉండాలి కానీ ప్రయాణికులు కొన్నిసార్లు 160 కిలోమీటర్లు ఆపై వేగంతో ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకూ జరిగిన వాహనాలు ఢీకొని ప్రమాదం జరిగినపుడు అక్కడ వాహనాల్లో స్పీడు మీటర్లు అత్యధిక వేగం వద్ద ఆగిపోయి కనిపిస్తున్నాయి. ప్రధాన క్యారెజ్? వేపై మధ్యలో వాహనాలను నిలపటానికి అవకాశం లేదు. అలాంటి వాహనాలను ప్యాట్రోలింగ్ తొలగించాలి. లేదంటే డ్రైవర్?ను అక్కడి నుంచి పంపించేయాలి. ఇది నిరంతరాయంగా జరుగుతూ ఉండాలి. ప్రధాన క్యారెజ్? వేపై వాహనాలను నిలపటం వల్ల వెనుక నుంచి వచ్చే వాహనాలు డ్రైవర్ల దగ్గరికి వచ్చేవరకు చూడలేకపోతున్నారు. హెవీ ట్రక్కులు, లారీలు మొదలగు భారీ వాహనాలు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తునే ఉంటాయి. సుదీర్ఘ దూరం ప్రయాణించటం, డ్రైవర్లకు విశ్రాంతి లేకపోవటం, మద్యం మత్తు ప్రమాదాలకు కారణాలవుతున్నాయి. ఔటర్? చుట్టూ 24 ప్రాంతాల్లో జంక్షన్లు, ట్రంపెట్?లు ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే డ్రైవర్లకు అయోమయ పరిస్థితి నెలకొంటుంది. ఈ క్రమంలో వాహనాలు ప్రమాదాలకి గురవుతున్నాయి.

**ఈ జాగ్రత్తలు పాటిటంచాల్సిందే**

ఔటర్ రింగ్?రోడ్డులో వేగ పరిమితిని నిరంతరం పాటించాలి. అతి వేగాన్ని నియంత్రించాలి.

నిద్రమత్తులో ఉన్నప్పుడు వాహనాన్ని నడపరాదు. సురక్షితమైన చోట మాత్రమే వాహనాన్ని ఆపాలి.

వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయటం, అనవసరమైన చోట విశ్రాంతి తీసుకోవటం వంటివి చేయరాదు. వాహనంలో ఏవైనా సాంకేతికపరమైన లోపాలు ఉన్నట్లు అనిపిస్తే ప్రయాణాన్ని అక్కడితో ఆపివేయాలి. అనుకోకుండా మంటలు చెలరేగితే రక్షితమైన చోట వాహనాన్ని నిలిపి, అత్యవసర సేవలకు కాల్? చేయాలి.

**అధికారులు అవగాహన కల్పించాలి**

ఔటర్? రింగ్?రోడ్డుపై భద్రతా నియమాలపై డ్రైవర్లకు సరైన అవగాహన కల్పించాలి. ప్రమాదాలు తరచుగా జరిగే ప్రదేశంలో అదనంగా భద్రతా చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అధికారులు ట్రాఫిక్?ను గమనిస్తూ ఉండాలి. ప్రమాదాలు జరిగినపుడు అత్యవసర బృందాలను ఏర్పాటు చేయాలి.






## ఫుడ్ డెలివరీ గోడౌన్లపై దాడులు

- గడువు ముగిసిన ఆహార పదార్థాలు స్వాధీనం

**టి మీడియా, నవంబర్ 28 , హైదరాబాద్:**

జెప్టో, రిలయన్స్ జియోమార్ట్, బ్లింకిట్, బిగ్‌బాస్కెట్, జొమాటో, స్విగ్గీ, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, స్థానిక యూనిట్లు వంటి ప్రధాన ఇ-కామర్స్, క్విక్-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు నిర్వహిస్తున్న గిడ్డంగులపై ఆహార భద్రత కమిషనరేట్ ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ సమయంలో అధికారులు 75 గిడ్డంగులను తనిఖీ చేశారు. 98 ఎన్‌ఫోర్స్‌మెంట్ నమూనాలను, 124 నిఘా నమూనాలను తదుపరి పరీక్ష కోసం సేకరించారు. ఈ తనిఖీలో 1,903 యూనిట్ల గడువు ముగిసిన ఆహార పదార్థాలు, ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. వీటిని తప్పుగా బ్రాండ్ చేసినట్లు, తప్పుదారి పట్టించే లేబుల్‌లను కలిగి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అదనంగా, అధికారులు 76 కిలోల గడువు ముగిసిన పాత ఆహారాన్ని గమనించారు. వాటిలో కుళ్ళిన కూరగాయలు, అసురక్షిత వినియోగ వస్తువులు ఉన్నాయి. నిబంధనలు పాటించని 32 సంస్థలకు నోటీసులు జారీ చేశారు. ఇకపై నిబంధనలు పాటించకపోతే జరిమానాలు, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆహార భద్రత అధికారులు హెచ్చరించారు.

# వెలుగులు నింపిన మహనీయుడు

- మహాత్మ జ్యోతి రావు పూలే 135వ వర్ధంతి



**టీ మీడియా,నవంబర్ 28, ధర్మారం:**

కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలోమండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్‌లో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగానివాళు లర్పించారు. ఈ సందర్భంగా బొల్లి స్వామి మాట్లాడుతూ, బడుగుబలహీన వర్గాలప్రజలకు విద్యనుఅందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిరావుపూలే, అణచివేతకు గురైనవర్గాలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారికిసాధి కారతకల్పించడంలో ఎనలేని కృషిచేసిన గొప్ప సామాజిక సంస్కర్త, విద్యావేత్తఅని, స్త్రీవిద్యకు ప్రాధాన్యత, పూలె అని ఆదినుంచీ కులవ్యవస్థనుతీవ్రంగా వ్యతిరేకిస్తూనే, మహిళా విద్యకోసం అద్భుతమైన కృషిచేశారని, స్త్రీలు సమానత్వం పొందాలంటే విద్యతప్పనిసరి అనిబలంగా విశ్వసించి, 1848వసంవత్సరంలో పూణేలో బాలికలకోసం తొలిసారిగాపాఠశాలను స్థాపించిన ఘనతపూలేకు చెందుతుందని. దేశ వ్యాప్తంగా140పాఠశాలలను ప్రారంభించి, అణగారినవర్గాల కోసం విద్యతలుపులు తెరిచారని పూలేదంపతులు బాల్యవివాహాలకు వ్యతిరేకంగాఉంటూనే, వితంతువు నర్వివాహానిక 'మద్దతుగాని లిచారని బొల్లిస్వామి తెలిపారు. తమహక్కుల కోసంపోరాడి, తమజీవితాన్నిప్రజలకు అంకి తంచేసినగొప్పనాయకుడు జ్యోతి రావుపూలేఅనికొనియాడారు. కార్య క్రమంలోతెలంగాణ గురు కులాలపేరెంట్స్ అసోసియేషన్,టిజిపి ఏరాష్ట్రనా యకులు ధారమధు, వ్యవసాయ మార్కెట్కమిటీ డైరెక్టర్, కాంపల్లి రాజేశం, టిజిపిఏ, జిల్లానాయకుల ఎసుంచు మల్లేశం, దళిత సంఘనాయకులు ఇరుగు రాలరాజ నర్సు,సిలుములరాజ మల్లయ్య, దూడలచ్చ య్య, బహుజన నాయకులు గుండా గంగయ్య, మదన్మో హన్, రామగిరిలింగయ్య, ఉప్పులేటిరాజేశం, కాంపల్లిసతీష్, గాజుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రాల వద్ద విరుద్ధంగా తూకాలు

- పరిశీలించిన బీసీ పొలిటికల్ జేఏసీ



**టీ మీడియా నవంబర్ 28 పెబ్బేరు :**

శుక్రవారం ప్రభుత్వ పెద్దలు రైతులను రాజులను చేస్తామని చెబుతారు.. కాని ఆరుగాలం శ్రమించిన పంటను కొనకుండా ఎండలో కూర్చోబెట్టి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం ఆయన పెబ్బేరు మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలో రైతుల కల్లాలను మరియు తూకాలను పరిశీలించి మాట్లాడారు నెల రోజుల నుంచి రైతులు కొనుగోలు కేంద్రంలో వడ్లను ఆరబోసుకుంటే కొనే దిక్కులేదని వాపోయారు కొందరివి ఇన్ని రోజులకు తూకాలు అవుతుంటే రైతులను అమాయకులను చేసి 43, 42 కిలోలు తూకం చేస్తున్నారని ఈ విషయమై సివిల్ సప్లయ్ డీఎంను విచారించగా 40 కిలోల 600 గ్రాములు మాత్రమే తూకం చేయాలని చెబుతున్నారని అన్నారు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సివిల్ సప్లయ్ అధికారులు మిల్లర్లు ప్రజాప్రతినిధులు రైతులను నిండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు మంత్రులు ఎమ్మెల్యేలు రోజూ ఏసీ కార్లల్లో తిరుగుతున్నారు ఎండలో కష్టపడుతున్న రైతులను మాత్రం గాలికొదిలేశారని పీఏసీఎస్ ఛైర్మన్ ఇక్కడికి వచ్చి గల్ల పట్టి ఎక్కువ తూకం ఎందుకు వేస్తున్నారని అడగాల్సింది పోయి ఏదీ పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు ఇక్కడ లారీల సమస్య కూడా ఉందని, ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ పద్ధతిలో లారీలు పంపిణీ చేయడం కోసం అనుమతి పొందిన వ్యక్తులతో నిజంగా లారీలు ఉంటే ఎందుకు ధాన్యం త్వరగా తరలించడం లేదని ప్రశ్నించారు. కేవలం తమకు ఉన్న పలుకుబడితో పైరవీలు చేసి ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ పొందడం వల్ల నేడు ఈ పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు మేల్కొని త్వరగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వివి గౌడ్,దేవర శివ వడ్డె రాజురమేష్ గౌడ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా దివాస్ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**టీ మీడియా, నవంబర్ 28,మేడ్చల్:**

దీక్షా దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రేపు ఉదయం గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్ష కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా సభా వేదికతో పాటు స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన భోజన ఏర్పాట్లను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధనకై తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాల సాక్షిగా స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ గారు చావు నోట్లో తలపెట్టి మరీ పోరాడారని తెలంగాణ ప్రాంత ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన నాయకుడు కేసీఆర్ గారని అన్నారు. వారి పోరాట పటిమను నేటి యువతరానికి తెలియజేసేలా ఈ దీక్ష దివాస్ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ప్రతీ ప్రజాప్రతినిధి, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్ కుమార్ గౌడ్‌ని కలసిన బికెఆర్



**టీ మీడియా,నవంబర్ 28,మేడ్చల్:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు శ్రీ మైనంపల్లి హనుమంతరావు నూతనంగా ఎన్నికైన మెదక్ డిసిసి అధ్యక్షులు అంజనేయులు గౌడ్ వారితోపాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి కలిసి టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



**టీ మీడియా ,నవంబర్ 28, పెబ్బేరు:**

అంటరానితనం అస్పృశ్యలకు వ్యతిరేకంగా పోరాడి అణచివేయబడ్డ వర్గాలకు చదువు చెప్పించిన మహాత్ముడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మండలబహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెబ్బేరు మున్సిపాలిటీ నందు జ్యోతిరావు పూలే గారి కాంస్య విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ స్టేట్ ఈసీ మెంబర్ గణపురం కృష్ణ గారు వనపర్తి జిల్లా అధ్యక్షులు గూడెం ఎల్లస్వామి పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎర్రం భరత్ పట్టణ అధ్యక్షులు తిమ్మన్న గారి అశోక్ సామ్రాట్ వనపర్తి జిల్లా బివిఎఫ్ కన్వీనర్ బదుగం కార్తీక్ గూడెం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్‌కు ఎంపికైన విద్యార్థులు



**టీ మీడియా ,నవంబర్ 28 ,పెబ్బేరు:**

రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ విజేతలు ప్రతి ఏటా జన విజ్ఞాన వేదిక తెలంగాణ వారు నిర్వహించేటటువంటి చెకుముకి సైన్స్ సంబరాలు 2025 జిల్లా స్థాయిలో పెబ్బేర్ మాస్టర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది ఈ పోటీలలో విద్యార్థులు షర్మిల ఉదయ్ కుమార్ రెడ్డి మరియు కీర్తనలు పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఈ విద్యార్థులను వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని జన విజ్ఞాన వేదిక సభ్యులు మెమెంటో తో సన్మానించి అభినందించడం జరిగింది ఈ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి ఉపాధ్యాయ బృందం మరియు వారి తల్లిదండ్రులు అభినందించారు.

## పట్నాల మహోత్సవంలో పాల్గొన్న మంత్రి



**టీ మీడియా,నవంబర్ 28,ఎండపల్లి:**

మండల కేంద్రంలోని పర్వతాల మల్లికార్జున స్వామి పట్నాల మహోత్సవం లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. మంత్రి కి ఆలయ కమిటీ సభ్యులు ఒగ్గు కళాకారులు డోలు చప్పుడ్లతో నృత్యాలతో ఘనంగా స్వాగతంపలికి షాల్వతో సన్మానంచేసారు. తదానంతరం మంత్రి స్వామివారి దర్శనం చేసుకొని ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని దేవస్థానాల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడిఉంటుందని పునరుద్ఘాటించారు. దేవాలయాల అభివృద్ధిక ి త్వరలోన ే ప్రత్యేకచర్యలు తీసుకుంటామని మంత్రిహామీ ఇచ్చారు. పట్నాలమహోత్సవాన్ని దిగ్విజయంగానిర్వహించిన ఆలయకమిటీ, స్థానికులను మంత్రి అభినందించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపత్రి శైలందర్ రెడ్డి, మద్దుల గోపాల్ రెడ్డి, నాయకులు మహ్మద్ అఖి, సత్య నారాయణ రావు,గంగాధర్ ,శ్రీనివాస్, బోరింగ్ రవి,బాలింగం,అశోక్, మంతెన లక్ష్మణ్, రాంరెడ్డి,రమణరెడ్డి, నారాయణ, చెన్నకుమారస్వామి, నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక




**టీ మీడియా,నవంబర్ 28, బెల్లంపల్లి :**

బెల్లంపల్లి పట్టణ ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. పట్టణంలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో శుక్రవారం ఈ ఎన్నిక ను నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహమ్మద్ గౌస్ బాయ్, ఉపాధ్యక్షుడిగా షేక్ ఫైన్ కోశాధికారిగా మేడిపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా అస్లాం మహమ్మద్ షేక్ బాబా, సహాయ కార్యదర్శిగా ఆసంపల్లి గోపి, న్యాయ సలహాదారుగా హైకోర్టు న్యాయవాది మహమ్మద్ ఇమ్రాన్ లను ఏకగ్రీయంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్ భాయ్ మాట్లాడుతూ... ఫ్రూట్ పర్సెంట్ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రోడ్డు విస్తరణలో షాపులు తోపుడు బండ్లు కోల్పోయిన ఫ్రూట్ వ్యాపారులకు తగు స్థలాలు కేటాయించి పునరావాసం కల్పించాలని కోరారు. తన నియామకానికి, నూతన కమిటీని ఏకగ్రీవ కోసం కృషి చేసిన ప్రతి సభ్యులకి గౌస్ కృతజ్ఞతలు తెలిపారు.

# వాళ్లొస్తే డిగ్రీ - వీళ్లొస్తే ఎంబీఏ

- బోర్డులు మారుస్తూ కళాశాలల అక్రమాలు



**టి మీడియా, నవంబర్ 28 , హైదరాబాద్ బ్యూరో:**

ఊసరవెల్లి రంగులు మార్చే జీవి అని అందరికీ తెలిసిన విషయమే. వాతావరణానికి అనుగుణంగా తనను తాను రక్షించుకునేందుకు ఇలా రంగులు మార్చుకుంటుంది. అయితే నగరంలో కొన్ని కళాశాలలు దీనిని అనుకరిస్తున్నాయి. పలు యూనివర్సిటీలకు సంబంధించిన తరగతులను ఒకే బంగ్లాలో నిర్వహిస్తూ అధికారుల తనిఖీ సమయాల్లో బోర్డులు మారుస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాయి. ఏదైనా ఓ కళాశాల ఒక యూనిర్సిటీకి అనుబంధంగా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. అయితే ఇలా కాకుండా ఓ యూనివర్సిటీ కింద రిజిస్ట్రేషన్లు చేయించుకుని, విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు వేరే యూనివర్సిటీకి సంబంధించిన కళాశాల బంగ్లాలో తరగతులు నిర్వహిస్తున్నారు. తాజాగా ఈ విషయంపై ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్? మొలుగరం తీవ్రంగా మండిపడ్డారు. వివరాల్లోకి వెళితే, **ఒకే భవనంలో రెండు యూనివర్సిటీలు**

ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ కోర్సులకుఅనుమతిపొందుతున్న కొన్ని ప్రైవేటు కళాశాలల యజమానులు ఒకే భవనంలో ప్రైవేటు వర్సిటీలు, ఇతర రాష్ట్రాల వర్సిటీల ఇంటిగ్రేటెడ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఓయూ అనుబంధ గుర్తింపు ఉన్న కళాశాలల్లో ఇలా ఇతర వర్సిటీల తరగతులు బోధించకూడదు. రాంనగర్?లో సన్? డిగ్రీ కళాశాల యాజమాన్యం దిల్లీలోని ఓ విశ్వవిద్యాలయంతో ఒప్పందం కుదుర్చుకుని విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి తరగతులు నిర్వహిస్తోంది.

**సమయం చూసి బోర్డుల మార్పు**

ఓయూ ఆడిట్? విభాగం ఇటీవల తనిఖీలు నిర్వహించి సన్? డిగ్రీ కళాశాలకు రూ.8 లక్షల జరిమానా విధించింది. సన్? డిగ్రీ కళాశాలతో పాటు గ్రేటర్ పరిధిలోని మరికొన్ని ప్రైవేటు కళాశాలలు అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఓయూ అధికారులు తనిఖీలు నిర్వహించే సందర్భంలో ఆ భవనం డిగ్రీ కళాశాలగా మారిపోతుంది. ప్రైవేటు, ఇతర రాష్ట్రాల వర్సిటీల ప్రతినిధులు వెళ్లినప్పుడు ఎంబీఏ, ఎంసీఏ కళాశాలగా బోర్డులు ఉంటున్నాయి. ఈ అక్రమ వ్యవహారం ఇప్పటి వరకు గుట్టుగా సాగింది. ఓయూ అధికారులు కొందరు ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అంతర్గతంగా సమాచారాన్ని సేకరిస్తున్నారు.

**ఇక్కడే ఉన్నా ఇతర రాష్ట్రాల్లో చదివినట్లు**

నగరంలోని పలు కళాశాలల యజమానులు ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు గుర్తింపు వర్తించకున్నా ఇతర రాష్ట్రాలకు చెందిన యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. ఇదే అనుభవంతో ఎంబీఏ, ఎంసీఏ, ఇంటిగ్రేటెడ్? కోర్సులు నిర్వహిస్తున్నారు. రికార్డుల ప్రకారం ఆయా కోర్సులు చదువుకుంటున్న వారు ఓయూ పరిధిలో ఉండరు. గ్రేటర్ హైదరాబాద్?లో చదువుకుంటున్నా ప్రైవేటు, ఇతర రాష్ట్రాల్లో చదువుతున్నట్లుగానే వ్యవహరిస్తారు.

**కఠిన చర్యలు తీసుకుంటాం**

ఓయూ పరిధిలో కొన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్? మొలుగరం పేర్కొన్నారు. కళాశాల భవనాల్లో ఇతర రాష్ట్రాల వర్సిటీలకు చెందిన ఎంబీఏ, ఇంటిగ్రేటెడ్? కాలేజీలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు.



## పూలే వర్ధంతి సందర్బంగా ఘన నివాళులు

**టీ మీడియా, నవంబర్ 28, మేడ్చల్ :**

జీడిమెట్ల డిపో ఆవరణలో జ్యోతిభపులే 135 వర్ధంతి పురస్కరించుకొని జీడిమెట్ల డిపో కార్మికులు పాల్గొని నివాళులు తెలిపారు ఈ కార్యక్రమం లొడిపో బీసీ సెక్రటరీ ముద్దం మహేష్ యాదవ్ డిపో బీసీ ప్రెసిడెంట్ కోలా రాజు గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్ సీనియర్ నాయకులు,మధుసూదన్ గోవర్ధన్, అశోక్ స్టేట్ లీడర్స్ రమేష్ మదర్ జాయింట్ సెక్రటరీ ఉమాదేవి కృష్ణ భాయి భారతమ్మ కవిత శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో మాజీ నక్సలైట్ దారుణ హత్య



**టి మీడియా, నవంబర్ 28,రాజన్నసిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గండి లచ్చపేటకు చెందిన బల్లెపు నర్సయ్య అనే మాజీ నక్సలైట్ దారుణ హత్యకు గురయ్యాడు. ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో నర్సయ్య గతంలో తాను ఎందరినో చంపినట్లు పేర్లతో సహా వెల్లడించడంతో ఈ ఘటన చోటుచేసుకుందని సమాచారం. నర్సయ్య తన తండ్రిని చంపినట్లుగా నిర్ధారణకు వచ్చిన జగిత్యాలకు చెందిన జక్కుల సంతోష్ పగతో రగిలిపోయాడు. సంతోష్ పథకం ప్రకారం నర్సయ్యను సిరిసిల్ల సమీపంలోని అగ్రహారం గుట్టలకు పిలిపించి హతమార్చాడని విశ్వాసనీయ సమాచారం. హత్య అనంతరం జక్కుల సంతోష్ జగిత్యాల పోలీసులకు లొంగిపోయాడు. పాత కక్షలు, ప్రతీకారం నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సర్పంచి, వార్డు మెంబర్లు గెలవాలి

## స్థానికంపై మారుతున్న పార్టీల వ్యూహాలు

**టి మీడియా, నవంబర్ 28 , హైదరాబాద్ బ్యూరో :**
స్థానిక సంస్థల పై ఆట మొదలైంది. ఈ కుర్చీల ఆటలో గెలుపు ఎవరిని వరిస్తోందో అని అంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. మరి ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారనే దానిపై అంతా ఆధారపడి ఉంది. పంచాయతీ ఎన్నికలు అనగానే ప్రధాన పోటీ సర్పంచి కుర్చీ కోసమే. ఆ కుర్చీని గెలుపొందాలని ఆశావహులు అంతా అనుకుంటారు. కానీ మిగిలిన వార్డు మెంబర్ల స్థానాలను కూడా గెలిస్తేనే ఆ గ్రామంలో పట్టు సాధించవచ్చు.
కేవలం సర్పంచి పదవిని గెలుచుకోవటంపైనే దృష్టి పెడితే రాజకీయంగా మరో ప్రతికూలతను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందనేది పార్టీల ఆలోచన. గ్రామంలో ఏ పని చేయాలన్నా పంచాయతీ తీర్మానమే ప్రధానం కానుంది. మెజారిటీ వార్డు సభ్యులు ఆ నిర్ణయాన్ని సమ్మతించాలి.

### ఓటర్ల ప్రసన్నం ముఖ్యం

ఈ క్రమంలో సర్పంచి అనే వ్యక్తి తనకు అనుకూలంగా ఉంటే వ్యక్తులనే వార్డుల నుంచి గెలిపించుకోవాలి. ప్రతి ఒక్క ఓటరు సర్పంచికి ఒక ఓటు, వార్డు మెంబర్?కు మరో ఓటు వేస్తారు. ఒకే పార్టీ మద్దతుతో బరిలో ఉన్న వారికే రెండు ఓట్లను వేస్తారనే గ్యారంటీ లేదు ఇక్కడ. ఎందుకంటే చేరో ఓటు వేద్దామని అనుకుంటారు. దీనిని




దృష్టిలో పెట్టుకొనే గ్రామంపై పూర్తిస్థాయి పట్టుకోసం రెండు పదవులను గెలుపొందేలా ప్రధాన పార్టీలు వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి.

### తొలి విడతపైనే

డిసెంబరు 11వ తేదీన తొలి విడతతో గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రారంభం కానున్నాయి. అదే రోజునే తొలి విడత ఫలితాలు వెలువడనున్నాయి. వీటి ప్రభావం రెండు, మూడో విడతలపై పడే అవకాశం ఉంది. ఎందుకంటే మొదటి విడతలో ఎక్కువ మెజార్టీ వచ్చిన వారిపైనే రెండో, మూడో విడత ఓటర్లకు ఆకర్షణ ఉంటుంది. అందుకే మొదటి విడతలో సత్తా చాటాలనే వ్యూహాలతో నాయకులు ఉన్నారు. ఇందుకు కాంగ్రెస్‌లో ప్రజాప్రతినిధులు, డీసీసీ అధ్యక్షులు మేజర్ పంచాయతీల అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. గురువారం ఆశావహుల పేర్లపై ఆయా మండలాల నాయకులతో చర్చించారు. బీఆర్ఎస్ నేతలు కూడా దీక్షా దివస్ సన్నాహక సమావేశాల సందర్భంలోనే ఈ అంశాన్ని కూడా చర్చిస్తున్నారు.

### ఎంపిక బాధ్యత వారిదే

బరిలో నిలిపే అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీలు ఇప్పటికే కసరత్తును ప్రారంభించేశాయి. రిజర్వేషన్ల ఆధారంగా గెలుపు అవకాశాలు ఉన్న వారి పేర్లను సూచించాలని ఆయా పార్టీ నేతలు మండల, గ్రామస్థాయి ముఖ్య నాయకులకు పలు సూచనలు చేస్తున్నారు. సర్పంచి, వార్డు సభ్యుడి స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల పేర్లు ఎంపిక చేసే పనిలో నిమగ్నం అయ్యారు. పోటీకి ఎక్కువ మంది ఆసక్తి చూపే చోట మూడేసి పేర్లు సూచిస్తే కాంగ్రెస్‌లో ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్‌లో నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు వారిలో నుంచి ఒకరిని ఎంపిక చేయనున్నాయని తెలుస్తోంది. బీజేపీ సైతం బలంగా ఉన్న గ్రామాల నుంచి పోటీకి నిలిపే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది. వామపక్షాలు సైతం తమకు పట్టున్న గ్రామాల్లో పోటీకి నిలిపేందుకు సిద్ధం అవుతున్నాయి.




## మరోసారి భూముల వేలం

**టీ మీడియా, నవంబర్ 28,హైదరాబాద్:** కోకాపేట భూములకురెండో విడత ఈ-వేలం నిర్వహిస్తున్నారు. ప్లాట్ నంబర్ 15, 16లోని 9 ఎకరాల భూమికి ఆన్ లైన్ లో వేలం వేశారు. హెచ్ఎండీఏ భూముల ప్రారంభ ధరను రూ.99 కోట్లుగా నిర్ణయించింది. నవంబర్ 25న జరిగిన తొలివిడత వేలంలో రికార్డు స్థాయి ధర పలికింది. కోకాపేట భూములు ఎకరానికి రూ. 137.25 కోట్లు ధర పలికింది. కోకాపేట నియోపోలీస్లో 29 ఎకరాలు, మూసాపేట దగ్గరున్న 16 ఎకరాల భూమిని వేలానికి హెచ్ఎండీఏ సిద్ధమైంది. డిసెంబర్ 3,5 తేదీల్లో మిగతా ప్లాట్లకు ఈ-వేలం నిర్వహించనుంది. కోకాపేట నియోపోలీస్ ప్లాట్లకు ఎకరానికి ప్రారంభ ధర రూ. 99 కోట్లు, కోకాపేట గోల్డెన్ మైల్ ప్లాట్లకు ప్రారంభ ధర ఎకరానికి రూ. 70 కోట్లు, మూసాపేట ప్లాట్లకు ప్రారంభ ధర ఎకరానికి రూ. 75 కోట్లుగా నిర్ణయించింది. భూముల వేలం ద్వారా ఆదాయం భారీగా వస్తుందని హెచ్ఎండీఏ ఆశిస్తోంది.



## జర్నలిస్టుకు రూ.50 వేల ఆర్థిక సహాయం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**టీ మీడియా,నవంబర్28, జగిత్యాల:**
రిపోర్టర్ షఫీకి అండగా నిలిచిన సంక్షేమ శాఖమంత్రి.తెలంగాణ రాష్ట్రసంక్షేమశాఖమంత్రి, శాసనసభ సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తమలోని మానవత్వాన్ని చాటుకున్నారు.అనారోగ్యంతో బాధపడుతూహైదరాబాద్‌లోని రెనోవా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగిత్యాల జిల్లాకు చెందిన ఐ-న్యూస్ రిపోర్టర్ షఫీ ని హాస్పటల్ కి వెళ్లి తన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వైద్యులతో మాట్లాడి మెరుగైనా వైద్యం అందించాలని డాక్టర్ లతో మాట్లాడి,తదానంతరంమంత్రి తమ వ్యక్తిగత నిధుల నుండి 50,వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ షఫీ కి సంబందించిన ప్రెస్ క్లబ్ సభ్యులకుఅందజేశారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,మీడియా మిత్రుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. ఆరోగ్యసమస్యలు ఎదుర్కొంటున్న జర్నలిస్టుకు తమ వంతుగా వ్యక్తిగతసహాయం అందించడం సంతృప్తిగా ఉందని వ్యక్తంచేశారు. జర్నలిస్టుకు ప్రభుత్వం అండగా ఉంటుందని. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు బలహీన వర్గాలకు మంచి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తోందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు పార్టీనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలకు ఆత్మకూరు విద్యార్థులు

**టీ మీడియా, నవంబర్ 28 ,ఆత్మకూరు:**



27 న జడ్చర్ల లో నిర్వహించిన అండర్ 17 ఉమ్మడి జిల్లా టేబుల్ టెన్నిస్ ఎంపికలలో ఆత్మకూరు బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన దర్శన్, అశోక్ లు తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు వీరు తేదీ 01.12.2025 నుంచి 3.12.25 వరకు ఖమ్మంలో జరగబోయే రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొంటారు వీరిరువురిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె బాలస్వామి ఉపాధ్యాయ బృందం, మండల ఎం ఈ ఓ బాలరాజు , వాలీబాల్ కోచ్ ఖాదర్ , సంతోష పీడీ మరియు పట్టణ ప్రముఖులందరూ ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకట్ ని అభినందించారు.

## బిజెపి మున్సిపల్ అధ్యక్షుడిగా మండ్ల సురేష్



**టీ మీడియా, నవంబర్ 28, ఆత్మకూరు :**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఎం సురేష్ ఎన్నుకున్నట్టు నారాయణపేట జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ప్రకటన విడుదల చేశారు.ఆత్మకూరు మున్సిపల్ ప్రధాన కార్యదర్శులుగాపుల్లరి రమేష్,చందు, ఎంఏ సమ్మద్ లను ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో అశ్విన్ కుమార్ బీజేపీ మాజీ మున్సిపల్ లో లీడర్, జిల్లా నాయకులు కే ఆనంద్, ఆంజనేయులు ముదిరాజ్ జిల్లా కౌన్సిల్ నెంబర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, నవంబర్ 28, సుల్తానాబాద్:**



ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జ్యోతిరావు పూలె వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ధనాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు, పడాల అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక సమావేశం

**టీ మీడియా, నవంబర్ 28,మేడ్చల్:**
సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం నాడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వెంకటేశంగౌడ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కట్టుబడి పనిచేయాలని, ప్రజల్లో మంచి సేవలు అందించగల, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీ శక్తిని మరింత బలోపేతం చేసే విధంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ రెడ్డి,గణేష్ అప్పు, గోపాల్, కొండల్ రెడ్డి మొగులయ్య, తుపాకుల రాజు, నరహరి,సత్యనారాయణ, శేఖర్ గౌడ్, లక్ష్మణ్, నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు హాజరయ్యారు.



## కేసీఆర్ దీక్ష నాటకం

**పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్**

**టీ మీడియా,నవంబర్ 28,హైదరాబాద్:**
తెలంగాణ సెంటిమెంట్ ను కేసీఆర్ వాడుకున్నారని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గాంధీభవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆరోపించారు. ఇప్పుడు దీక్ష దివస్ పేరుతో మరోసారి సెంటిమెంట్ రాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని మహేష్ కుమార్ సూచించారు. కేసీఆర్ చేసిన దీక్ష ఒక నాటకమని తెలిపారు. కేసీఆర్ మూడు రోజులకే దీక్ష ముగించి పలాయనం చిత్తగించారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. దీక్షను మధ్యలోనే విరమిస్తే.. విద్యార్థి సంఘాల నుంచి వ్యతిరేకత వచ్చిందని ఆయన వివరించారు. కేవలం కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదు.. కాంగ్రెస్ వల్ల తెలంగాణ వచ్చిందని వెల్లడించారు. పొట్టి శ్రీరాములు చేసిన దీక్షకు.. కేసీఆర్ దీక్షకు పొంతన లేదని ఆరోపించారు.
ఉద్యమంలో ఎవరి బిడ్డలు చనిపోయారో అందరికీ తెలుసన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ కుటుంబంలో, బంధువుల్లో ఎవరైనా చనిపోయారా? అని ఆయన ప్రశ్నించారు. ఉద్యమంలో పాల్గొన్న పేదలు, విద్యార్థులు, ఎస్టీలు, ఎస్సీలు, ఆత్మార్పణం చేసుకున్నారని సూచించారు. పేదలు, విద్యార్థులు, ఎస్సీలు, ఎస్టీల త్యాగాల వల్లే తెలంగాణ వచ్చిందని తెలిపారు. పేదల త్యాగాల వల్ల వచ్చిన తెలంగాణను పదేళ్లపాటు కేసీఆర్ కుటుంబం దోచుకున్నదని విమర్శించారు. ఆనాడు కిరోసిన్ పోసుకున్న హరీశ్ రావుకు అగ్గిపెట్ట ఎందుకు దొరకలేదు? అని మహేష్ కుమార్ ప్రశ్నించారు. సోనియా గాంధీ దయ లేకుంటే తెలంగాణ వచ్చి ఉండేది కాదని తేల్చిచెప్పారు. సోనియా తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ సీఎం అయ్యేవారు కాదని మహేష్ గౌడ్ తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకంలో భారీ స్కామ్

- రూ.11 కోట్లు మింగేసిన అధికారులు

**టీ మీడియా, నవంబర్ 28, బలరాంపూర్ :**



ఉత్తరప్రదేశ్?లో మిడ్ డే మీల్ (మధ్యాహ్న భోజన పథకం)కు సంబంధించి భారీ స్కామ్ బయటపడింది. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రూ. 11 కోట్లను టీచర్లు, అధికారులు, గ్రామపెద్ద సహా ఇంకొందరు కాజేశారు. ఈ కుంభకోణంలో ఇప్పటికే 45 మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అసిస్టెంట్ టీచర్, హెడ్ మాస్టర్, మిడ్ డే మీల్ జిల్లా కోఆర్డినేటర్, గ్రామ పెద్దతో సహా ఐదుగురిని అరెస్టు చేశారు.

### రికార్డులు తారుమారు చేసి స్కామ్

బలరాంపూర్ జిల్లాలోని సుమారు 2,200 పాఠశాలలకు సంబంధించిన మధ్యాహ్న భోజన పథకం తాలుక రికార్డులను తారుమారు చేయడం ద్వారా రూ. 11 కోట్లకు పైగా కుంభకోణం జరిగింది. బలరాంపూర్ బేసిక్ శిక్షా అధికారి (బీఎస్ఏ) ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా అసలు విషయం బయటపడింది. గత పదేళ్లుగా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డులను నిందితులు తారుమారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

### పోలీసులు ఏమన్నారంటే?

మధ్యాహ్న భోజన పథకంలో మోసపూరిత లెక్కలపై బలరాంపూర్ బీఎస్ఏ నవంబర్ 27న ఫిర్యాదు చేశారన్నారు పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) వికాస్?కుమార్ తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు పలువురిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ మధ్యాహ్న భోజన పథకం 2015 నుంచి కొనసాగుతోందని పేర్కొన్నారు. అయితే ఈ కుంభకోణం గురించి మరిన్ని ఆధారాలు సేకరిస్తున్నామని వెల్లడించారు. ముమ్మరంగా దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

**టీ మీడియా, నవంబర్ 28, పెద్దపల్లి:**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఆధ్వర్యంలో,అమర్ నగర్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి, పూలమాలలు వేసి, కొబ్బరికాయలగొట్టి, నివాళులర్పించిన, అనంతరం బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే, గొప్ప సామాజిక, సంఘసంస్కర్త, కుల నిర్మూలన కోసం, బడుగు బలహీనవర్గాలు, సామాజిక న్యాయం కోసం, అందరూ విద్యను అభ్యసించాలని, కుల వివక్ష లేని సమాజం కోసం, నిరంతరం పోరాటం చేసిన, గొప్ప సామాజిక, నాయకుడు బడుగు బలహీన వర్గాలు, సామాజికంగా, విద్య పరంగా, ఆర్థిక, రాజకీయంగా ఎదగాలని, బీసీలను చైతన్యం, చేయాలని నిరంతరం కృషి చేయడం జరిగినది. అన్నారు.ఈ కార్యక్రమంలో, పెద్దపల్లి మాజీ తాజా కౌన్సిలర్లు, బూతగడ్డ సంపత్, తాడూరి శ్రీమన్నారాయణ, నుగిళ్ళ మల్లయ్య, భూషణ వేన సురేష్ గౌడ్, దొడ్డుపల్లి జగదీష్, నంసని శ్రీనివాస్, బూతగడ్డ అజయ్, భీమజు సురేందర్, నక్క సంతోష్, తిరిగి శ్రీనివాస్ గౌడ్, నాగుల మల్యాల రాజేశం, తదితరులు పాల్గొన్నారు..

## ఆరుసార్లు పాదయాత్ర ద్వారా శబరిమల

**టీ మీడియా, నవంబర్ 28, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణ పూర్ కు చెందిన రమేష్ కన్నా గత అక్టోబర్ నెలలో అయ్యప్ప స్వామి మాల ధరించి రామకృష్ణాపూర్ నుండి శబరిమల యాత్రను ఇప్పటికీ ఆరుసార్లు పాదయాత్ర ద్వారా యాత్రను పూర్తి చేసుకొని శుక్రవారం రామకృష్ణాపూర్ శ్రీ విజయగణపతి దేవాలయం కు చేరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ అయ్యప్ప బృందం సభ్యులు ఆలయ ప్రాంగణంలో ఘనంగా రమేష్ కన్నా స్వామిని శాలువాతో సత్కరించారు.అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ మాల ధరించి పాదయాత్రగా శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకొని పట్టదానికి రావడం శుభకరమన్నారు.మరో 14 సార్లు యాత్రను దిగ్విజయం చేయాలని స్వాములు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుమార్ స్వామి, పొలం సత్తన్న స్వామి, రమేష్, సదానందం, దేవేందర్ చారి, శ్రీధర్ రెడ్డి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో కాంగ్రెస్ నాయకులు

- ఆలయ అభివృద్ధికి హామీ

**టీ మీడియా,నవంబర్ 28, ఎండపెల్లి:**



మండల కేంద్రంలో కొలువైన సుప్రసిద్ధ శ్రీ పర్వతాల మల్లన్న దేవస్థానంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మొహమ్మద్బ షీర్ప్రత్యే కపూజలు నిర్వహించారు. దేవస్థానానికి చేరుకున్న బషీర్‌కు ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారి మూల విరాట్టును దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మొహమ్మద్బష ీర్మాట్లాడుతూ రాష్ట్రఆలయ అభివృద్ధికి తనవంతుగా అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు పొట్లపల్లి సత్యనారాయణరావు, తోడేటి బాల్లింగం, మంతెన నర్సయ్య, మంతెన లక్ష్మణ్, భూసారపు అశోక్ గౌడ్, దేవి రవీందర్,దేవి అనిల్, తీపిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కనుకుట్లరఘు, ప్రశాంత్, నరేష్, కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండగట్టుకు పాదయాత్ర

**టీ మీడియా,నవంబర్ 28, లక్షెట్టిపేట :**



మంచిర్యాల కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మంచిర్యాల నుంచి జగిత్యాల జిల్లా కొండగట్టుకు శుక్రవారం పాదయాత్ర ప్రారంభించారు. లక్షెట్టి పేట మున్సిపాలిటీ పరిధిలోని ఇటిక్యాల గ్రామ లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో జగన్ ను లక్షెట్టిపేట కోర్టు న్యాయవాదులు స్వాగతించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా కేంద్రంలో కొన్ని సంవత్సరాల నుంచికోర్టుకు శాశ్వత బిల్డింగ్లే కపోవడంతో న్యాయ వాదులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కేంద్రంలో కోర్టుకు శాశ్వత బిల్డింగ్ నిర్మాణం జరిగితే తాను కొండగట్టు అంజన్న స్వామికి మొక్కులు తీర్చుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కలను తీర్చడానికి ఈపాదయాత్ర ప్రారంభించానన్నారు. జగన్‌ను సన్మానించిన వారిలో లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు వొజ్జల నళిని కాంత్, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, గోవిందరావు, వ్యాపారస్తులు పల్లెర్ల శ్రీనివాస్, దయాసాగర్ తదితరులున్నారు.

## తల్లి మరణం తట్టుకోలేక కొడుకు ఆత్మహత్య

**టీ మీడియా,నవంబర్ 28,తంగళ్ళపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకున్న హృదయ విదారక ఘటన స్థానికులను తీవ్ర షాక్‌కు గురిచేసింది. మండల కేంద్రానికి చెందిన మంచకట్ల లలిత (56) గురువారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందినారు. శుక్రవారం మానేరు వాగులో ఆమె మృతదేహం లభ్యం కావడంతో కుటుంబం విషాదంలో మునిగిపోయింది.తల్లిని ఆ స్థితిలో చూడగానే షాక్‌కు గురైన ఆమె కుమారుడు అభిలాష్ తీవ్ర మనోవేదనతో అక్కడికక్కడే అదే వాగులో దూకి ఆత్మహత్యకు యత్నించాడు. ఈ సంఘటనను గమనించిన స్థానికులు, అధికారులు వెంటనే స్పందించినప్పటికీ ఆయనను కాపాడలేకపోయారు.కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అభిలాష్ మృతదేహం కూడా గాలింపు చర్యల్లో లభ్యమైంది. తల్లి, కొడుకు ఇద్దరి వరుస మృతులతో తంగళ్ళపల్లి మండలంలో తీవ్ర విషాదం అలుముకుంది. స్థానికులు ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

## దీక్షా దివాస్ కు తరలిరావాలి

- మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**టీ మీడియా, నవంబర్ 28, పెద్దపల్లి:**



తెలంగాణ ఉద్యమ చరిత్రలో నవంబర్ 29కి ఒక ప్రత్యేకమైనటువంటి చరిత్ర ఉందని,తెలంగాణ సాధించుట కొరకు ఆనాటి ఉద్యమ నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ సాధించాలనే తపనతో దీక్ష చేపట్టినటువంటి రోజు ఇది. ఈ దీక్ష తెలంగాణ ఉద్యమ చరిత్రనే మలుపు తిప్పినటువంటి రోజు ఇది. దాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం దీన్ని దీక్షా దివస్గా మనం జరుపుకోవడం యావత్ తెలంగాణ బిడ్డలందరూ, ఉద్యమకారులందరూ, సకల జనులందరూ కూడా ఈ దీక్షా దివస్ లో పాల్గొని, తప్పకుండా 10 గంటలకు ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా పేరుపేరునా కోరుకుంటున్నాను.